# తెల్లగుడ్డ



కుమార్. . . కుమార్. . . అని పిలవబడుతూ అందరికీ ప్రీతిపాత్రుడుగా ఉంటూన్న అతని పూర్తి పేరు అరుణకుమార్ అని తెలిసినప్పుడు 'పేరు బాగుంది, మనిషిలాగే' అనుకుని మురిసిపోయింది కవిత

ఆ విషయం నాకు బాగా తెలుసు.

అంతేగాదు, అరుణకుమారంటే కవిత ఏ త్యాగాని కైనా సిద్ధపడి తన జీవితాన్ని అతనికి కైంకర్యం చేసివేస్తుంది. అయితే ఆడది కాబట్టి తన భావాలను మగవాడిలా అంత త్వరగా బయటపెట్టదు. ఏదో నేను పై కాలేజీ ప్రొఫెసర్ని కావడంవల్ల కవిత భావాలను పసిగట్ట గలిగాను.

అరుణకుమార్ కవితకు తెలియడం మొన్న మొన్నటి నుండే. ఆ తరవాతనే నాకూ తెలిశాడు. అంతకు ముందు ఏ ఊళ్లో ఉండేవాడో, ఏ వాడలో ఉండేవాడో ఏమిటో ఎవ్వరికీ తెలియదని చెప్పాలేంకాని, అతను

కావుటూరు వేంకటనారాయణరావు

మద్రాసులో ఉంటూ ఎం. ఏ. చదివాడని కొంద రనగా విన్నాను.

ఒకళ్ళ సంగతి అనవసరం. మనకు—ముఖ్యంగా నాకు—కావలసింది కవిత విషయం.

కవితకు మటుకు అతని పుట్టుపూర్వోత్తరాలు తెలియవు.

ఎలా తెలుస్తాయి, మరి? పాపం, నల్లనివన్నీ నీళ్ళు, తెల్లనివన్నీ పాలు అనుకునే రకం కవిత. పట్టి అమాయకురాలు.

అందుకే కవిత అంటే పడి చస్తాను.

అసలు అరుణకుమార్‌ను గురించి తెలియవలసిన అవసరంకూడా లేదు. పుట్టుపూర్వోత్తరాల మీద ఆధారపడి నిర్ణయించే వ్యక్తిత్వం సరిఅయిందిగా ఉండదు.

ఎందుకంటారా?

హిరణ్యకశిపుని కొడుకు ప్రహ్లాదుడు.

రావణాసురుని తమ్ముడు విభీషణుడు.

కాబట్టి ఆ విధంగా చూచుకున్నట్లయితే బేరం కుదిరిపోతుంది.

అందుకనే అదేం పట్టించుకోలేదు కవిత, అరుణ కుమార్‌ను అరుణకుమార్‌గా చూడటంతప్ప.

ఈ నడుమ అరుణకుమార్‌కు కాస్త సుస్తీ చేసిందిట. ఆ విషయం విన్నప్పటినుండీ కవితలో ఉత్సాహం సన్నగిల్లిపోయింది. తన ఇష్టదైవం ఆ ఏడుకొండలస్వామిపటం ముందు కూచుని కొన్నాళ్ళు కఠోరంగా తపస్సు చేసిందని చెప్పవచ్చు అరుణకుమార్ ఆరోగ్యంగా ఉండాలని.

నిజం చెప్పాలంటే అనంతాన్ని ఆవరించి ఉన్న ఆకాశంలా కవిత మనస్సులో అంతటా అరుణకుమార్ ఆవరించి ఉన్నాడు.

'అది ప్రేమకాదుగదా!' అని తనకు తానే ప్రశ్నించుకుని, 'ఏమో, ఎందుకు కాగూడదు?' అని సమాధానంగా కూడా ఒక ప్రశ్న వేసుకుని, అరుణకుమార్ ఆలోచన వచ్చినప్పుడల్లా ఏదో అనిర్వచనీయమైన ఆనందాన్ని అనుభవిస్తోంది కవిత.

మరి!

కవితలాంటి అందగత్తె—రంభాద్యప్సరసల మేలు కలయిక!

విద్యాధికురాలు—ఎం. ఏ!

కళల కాణాచి! తన భరతనాట్యప్రదర్శనలతో సగం ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన అనుపమ నాట్యకళా శిరోమణి!

అటువంటి ఆడదానిచేత ప్రేమించబడటమంటే సామాన్యమా?

అయితే అరుణకుమార్‌కు సంబంధించినంతవరకు అలా అనుకోను వీల్లేదు; ఏదో నా లాంటి వాడి విషయంలో తప్ప.

స్వచ్ఛమైన పాలరాతిలాంటి ఆరడుగుల విగ్రహం అరుణకుమార్‌ది. నిమ్మపండులాంటి శరీర నిగనిగలు, తళుక్కుమనే తెల్లటి తలవెంట్రుకల తళతళలు. ఒకదానికొకటి పోటీ పడుతూంటాయి. కోలముక్కు. పెద్దకళ్ళు. ఆ కళ్ళలో ఏదో చెప్పరాని ఆకర్షణ. ముచ్చటైన పెదవులు. నవ్వితే జిగేలుమనే తీర్చిదిద్దిన పలువరుస. కొన్ని దేలి, చిన్న ఆపిల్‌పండులా అగుపించే గడ్డం. అతని నలుచదరపు ముఖం పైకి ఎగదువ్విన క్రాపుతో అందాలకు ఆలవాలంగా, ఆకర్షణకు ఆలంబనంగా ఉంటుంది.

సాధారణంగా అందం ఆడదాని సొత్తు అని అంటూ ఉంటారు. నేనూ అలాగే అనుకున్నా, అరుణకుమార్‌ను చూచేదాకా.

అతన్ని చూచాను కాబట్టి, అందం ఆడవాళ్ళది గాదనీ, మగవాళ్ళదేననీ గుండెధైర్యంతో చెప్పగలను; చెప్పి నెగ్గగలను.

కండలు తిరిగిన అతని బలిష్ఠమైన దేహం కళ్ళబడితే చాలు, అందం మగవాడిలోనే ఉందనిపిస్తుంది. ఈ నడుమ అంగసౌష్ఠవం పోటీల్లో పాల్గొని "స్త్రైణిక శ్రీ" బిరుదుకూడా సంపాదించాడు.

తన అందానికి తగినట్లు—బంగారానికి తావిగారంలా—ఎప్పుడూ తెల్లటిగుడ్డలే ధరిస్తూంటాడు అరుణ కుమార్, పాంటు వేసి ఇన్‌షర్ట్ చేసినా, పంచె కట్టి లాల్చీ తొడిగినా, పైజామామీద జుబ్బా వేసుకున్నా!

ఇంకా చెప్పవలసి వస్తే—

అతను వెళ్ళే స్కూటర్ తెల్లది.

అతను పెంచే పెంపుడుకుక్క సున్నంముద్దలా తెల్లటిది.

> ప్రేమికుని ఆయుధం ఆశ. దానితోనే అతను ముందడుగు వేస్తాడు; నిస్పృహ కలిగించే ఆలోచనలను దానితోనే ఖండిస్తూంటాడు.
>
> —షేక్‌స్పియర్

అతని చేతిలో ఎల్లప్పుడూ అగుపించే ఫాన్సీ స్టిక్ తెల్లటిది.

అతని చేతి గడియారం—స్ట్రాప్‌తో సహా తెల్లటిది.

అతను అభిమానించే నందివర్ధనంపువ్వు మరీ తెల్లటిది.

అతనూ తెల్లటివాడు.

అలాగే అతని మనస్సూ తెల్లటిది. దానికి కల్మషం అంటే ఏమిటో తెలియదు!

అలా చాలా విషయాలు అరుణకుమార్‌ను గురించి కవితకు తెలుసు.

కవితకు తెలుసుగాబట్టి నాకు తెలుసు.

మరి 'యత్రా కృతిః తత్రగుణాః" అన్నారు,. ఆకారం అందమైనదైతే మనసూ మంచిదై, గుణాలూ మంచివౌతాయి. అని కవితే ఓ మారు నాతో అంది.

ఆ సమయంలో నే నెంత బాధ పడ్డానో చెప్పలేను.

ఎందుకో మీరు గ్రహించే ఉంటారనుకుంటాను.

సరే, ఆ విషయం అలా ఉండనివ్వండి. నే నెటువంటి వాణ్ణయినా పరవాలేదు. ఇప్పుడు మనం చెప్పుకుంటు న్నది కవితను గురించీ, అరుణకుమార్‌ను గురించీను!

అరుణకుమార్ మంచివాడనుకోను మరో బలవత్తర కారణంగూడా ఉంది.

తన అందంతో, ఆ అందంలాంటి అందమైన మంచితనంతో, నాగరికమైన సభ్యతతో అరుణకుమార్ అందరినీ ఆకర్షించడం ఒక వంతు, కవిత తండ్రిని ఆకర్షించడం ఒక వంతు.

కవిత తండ్రి హరిహరశాస్త్రి శతావధాని, ఉద్దండ పండితుడు, కవితావతంసుడు, శాస్త్రపరిశోధకుడు—సామాన్యుడు మాత్రం గాదు. ఆయన పాతకొత్తల మేలుకలయిక. సనాతనత్వంలోని గొప్పతనం, మూఢత్వం ఎంత బాగా తెలుసునో, అలాగే అధునాతనత్వంలోని గొప్పతనాన్నీ, మూర్ఖత్వాన్నీగూడా బాగా తెలుసుకున్న వాడు. అటు పరాయివాళ్ళ మంచిని గ్రహించలేక, ఇటు మన గొప్పతనాన్ని నిలబెట్టుకోలేక సతమత మౌతున్న నేటి మన సమాజంలాంటి వాడు కా దాయన. కొత్తపాతల సమన్వయదృష్టి మన జీవితప్రగతికి ఎంతైనా అవసరమని వాదిస్తాడు. ఆయన ఎవర్నిఅయినా మంచివాడు అన్నాడంటే దాని అర్థం అదే.

అటువంటి హరిహరశాస్త్రి కంట్లో పడ్డాడు అరుణకుమార్.

"అరుణకుమార్‌ను అల్లుడుగా చేసుకోవాలను కుంటున్నాను!" అని ఆయన అన్నప్పుడు నా ముఖం మరీ నల్లబడిపోయింది.

"కవిత నాకు రాని కవితే. అందదు. ఆశించి ప్రయోజనం లేదు!" అని గుటకలు మింగాను.

అరుణకుమార్‌ను ఆ నాడు మధ్యాహ్నం ఇంటికి ఆహ్వానించాడు హరిహరశాస్త్రి. అరుణకుమార్ సాయంత్రం నాలుగు గంటలకు వస్తానన్నాడు. అతను మాట తప్పడు. హరిహరశాస్త్రి నన్నూ రమ్మన్నాడు. మేనమామను. కాదంటే బాగుండదని సరేనన్నాను.

నేను వెళ్ళేసరికి నాట్యసాధన చేసి ముగించి, మెల్లగా మిద్దె దిగి వస్తూ అగుపించింది కవిత, కాలిగజ్జెలు ఘల్లుఘల్లు మంటూంటే.

తీరా కిందికి దిగి వచ్చి సోఫామీద కూచుని సేద దీర్చుకోసాగింది.

అప్పుడే హరిహరశాస్త్రి తన గదిన్నుండి బయట పడ్డాడు, చేతిలో ఉన్న పెన్సిలు ఆడిస్తూ, ఏదో అర్థంకాక బాధపడుతున్నవాడిలా ముఖం పెడుతూ.

తండ్రిని చూచి కాలిగజ్జెలు విప్పుకుంటూ, "నాన్నా, మూడు కావస్తోంది. . . అరుణకుమార్ వచ్చేది నాలుగు గంటలకేగా!" అంది.

"అవునమ్మాయ్. ఆ విషయం నేను మరిచి పోలేదు. . . ఈ సమస్య నన్ను చంపేస్తోంది!" అన్నాడు హరిహరశాస్త్రి.

"ఏమిటే, నాన్నా?" అని అడిగింది కవిత.

"అర్జునుడు సరిగ్గా ఏ రోజున అస్త్రసన్యాసం చేశాడూ అనేది!"

"ఆ విషయం పోనివ్వండి, నాన్నా!" అంది కవిత విసుగ్గా.

ఆయన భగవద్గీతలోని చారిత్రిక విషయాలమీద పరిశోధన చేస్తున్నాడు.

"ఇది సామాన్యమైన విషయం కాదమ్మాయ్."

"నా కెందుకు, నాన్నా, ఆ విషయం. . . అసలు అరుణకుమార్‌ను ఇవాళ ఎందుకు పిలిచినట్లు?" అంది కవిత, తండ్రి అభిప్రాయం ఏమిటో తెలియక.

"ఆ మాత్రం అర్థం చేసుకోలేవా అమ్మాయ్. సరే, అతను రావడం నీ కిష్టంలేకపోతే చెప్పు. . ."

"నాన్నా!" అదోలా చూసింది కవిత.

"లేదులేమ్మా, తమాషా కన్నాను!"

"మీరేదీ మాటిగా చెప్పరు, నాన్నా!"

"పెళ్ళిచూపులమ్మా పెళ్ళిచూపులు!"

"నాన్నా!" ఆశ్చర్యపడుతూ లేచింది కవిత.

హరిహరశాస్త్రి దగ్గిరికి వెళ్ళి కూతురి తల నిమురుతూ, "ఏం? ఇష్టం లేదా?" అని అడిగాడు.

"అదికాదు, నాన్నా. . . నేను. . . అదే నాకు. . .!" ఆనందోద్వేగంలో తడబడుతూ అంది కవిత.

"నా సంగతి నీకు తెలుసు గదమ్మాయ్. నీ మనసులో మరేమన్నా ఉంటే చెప్పు!"

"అదేంకాదు, నాన్నా!" అంది స్థాణువైపోయిన కవిత.

"మరి ఈ విషయంలో స్వతంత్రించానని బాధగా ఉందా?"

"ఏమిటి, నాన్నా, మీకు కాకపోతే ఆ స్వాతంత్ర్యం మరెవరికుంది? నా ఇది అదిగాదు. కుమార్ ఎవరో, ఏమిటో తెలుసుకోకుండానే. . .!" నసిగింది కవిత.

హరిహరశాస్త్రి పగలబడి నవ్వి "భలేదానివమ్మాయ్. అదా నీ అనుమానం. అయితే ఆ విషయాలు నేను ఆలోచించలేదనేగా నీ అనుమానం. . . అరుణకుమార్‌ను గురించి నేను అన్ని విషయాలూ కనుక్కున్నాను. అతనికి తలిదండ్రులు లేరటమ్మా. పుట్టగానే తల్లి పోయిందిట. అతను మద్రాసులో ఎం. ఏ. చదువుతున్నప్పుడు తండ్రి పోయాడట. . . నీకు తెలియదేమోగానీ పెద్దవాళ్ళంటే అరుణకుమార్‌కు ఎంతో భక్తిశ్రద్ధలు. నే నగుపించినప్పుడల్లా, 'మీరే నాకు తలిదండ్రుల'నీ కాళ్ళకు మొక్కుతాడమ్మా. నేటి యువకుల్లో అంతటి గౌరవాన్ని పెద్దవాళ్ళంటే చూపేవాళ్ళు అరుదుగా అగుపిస్తారు. . . అదీ సంగతి. నా విషయం నీకు తెలునుగా—ఊరికే ఒక మనిషిని పొగడనని. అరుణకుమార్ అపరంజిలాంటి వాడు. అందరికీ అటువంటివాడు భర్తగా లభించడమ్మా. అతను నిన్నిష్టపడి పెళ్ళికి అంగీకరిస్తే అది నీ అదృష్టం అనుకో!" అన్నాడు.

ఎవరంటారు అరుణకుమార్‌ను భర్తగా పొందడం అదృష్టంకాదని.

పెద్దపెద్దవాళ్ళందరూ తమ బిడ్డలను అరుణకుమార్ కివ్వను ఆశ పడుతున్నారు.

అష్టైశ్వర్యాలూ ఉండవచ్చు. అయినా స్త్రీకి తగిన భర్త, పురుషుడికి తగిన భార్య లభించకపోతే జీవితం వృథా!

సినిమా బాగా లేకపోతే చూచే ప్రేక్షకుడిలా నేనొక పక్కన స్టూలుమీద కూచుని పుస్తకం ఒకటి తిరగవేస్తూ ఆ తండ్రీ కూతుళ్ళను గమనించసాగాను.

తన గదిలోకి వెళ్ళబోతూ ఆగి మరల కూతురి దగ్గిరికి వచ్చి "మీ అమ్మకుకూడా ఈ సంబంధం ఇష్టమేనటమ్మాయ్. మొన్న అరుణకుమార్ స్త్రీజనోద్ధరణని గురించి మాట్లాడాడట. మీ అమ్మ విని 'అరుణకుమా రెంత మంచివాడండీ! మా ఆడవాళ్ళంటే ఎంత భక్తిశ్రద్ధలూ!' అని లక్షసార్లు చెప్పింది!" అన్నాడు హరిహరశాస్త్రి, నడుంమీద చేతులు పెట్టుకుని వంగి నిలబడి.

కవిత తన రెండు కాలిగజ్జెలను విప్పుకుంటూ "అవును, నాన్నా. అతనిది అమితమైన జాలిగుండె.

ఆకారం మంచిదైతే మనసూ మంచిది అవుతుంది, గుణాలు మంచివిగా ఉంటాయన్నది పాత సామెత. ఈ నాడు ఆకారాన్ని బట్టి మంచి చెడ్డల్ని నిర్ణయించలేం. బంగారం కంటే మెరిసిపోయే నకిలీ వస్తువులు చలామణి అవుతున్న కాలంలో నిగ్గుతేల్చి మొగ్గు చూపడంలోనే వివేకం రాణిస్తుంది.

మీకూ తెలుసుగా, వరద బాధితుల సహాయార్థం ఎలా తిరిగిందీ. ఆడవాళ్ళయితే శ్రద్ధగా పనిచేస్తారని మమ్మల్నే ఎక్కువగా వాలంటీర్లుగా తీసుకున్నాడు!" అంది అరుణకుమార్ మంచితనానికి ఓ మెతాదు పెంచుతూ.

"అంతేనా? రాత్రిపూట బడి పెట్టి ఆడామగా అనే తేడా లేకుండా ఉచితంగా చదువు చెబుతున్నాడట. మొన్న పెన్నలో ఓ ఆడమనిషి మునిగిపోతూంటే రక్షించినందుకు మీ మహిళామండలి కలెక్టరు ఆధ్వర్యంలో అతన్ని గౌరవించింది గదా?"

"ఆ సంగతే మరిచాను, నాన్నా. నేనూ వెళ్ళాగా ఆ సన్మానసభకు. మా కార్యదర్శి కుమార్‌ను పొగుడుతూ అరగంటసేపు మాట్లాడింది!" అంది కవిత మిరిమీరిన ఉత్సాహంతో.

"అందుకనే నమ్మాయ్, అటువంటి వాడు నీ భర్త కావడం అదృష్టంగా భావిస్తున్నాను!" అని నొక్కి మరలాడు హరిహరశాస్త్రి.

కవిత ఆనందం మహార్ణవంలా మారిపోయింది. కళ్ళలో ఆనందబాష్పాలు నిలిచాయి. బుగ్గలు ఎరుపెక్కాయి. సోఫాలో కూచుని గుండెలమీద చేతులు పెట్టుకుని తియ్యటి ఊహలతో భవిష్యత్తును అలంకరిస్తూ ఆలోచించుకోసాగింది.

"ఎవరండీ ఇంట్లో?"

కవితతోపాటు నేనూ తిరిగి చూశాను.

తెల్లటి పట్టుచీర కట్టుకుని గర్వంతో ఉన్న ఓ ఆడమనిషి గుమ్మం ముందు నిలబడి ఉంది, చేత సంచి పట్టుకుని.

కవిత తన చేతిలో ఉన్న గజ్జెలను సోఫామీద పడవేసి ఆమె దగ్గిరికి వెళ్ళి "మీరు. . .!" అంది ఆమె ఎవరికోసం వచ్చిందో ననుకుంటూ.

"హరిహరశాస్త్రిగారి ల్లిదేనా?" అం దామె.

ఈమె వెక్కిరింపో, చూచాననుకుంటూ "ఆఁ" అంది కవిత.

ఆమె కవితను ఓ సారు ఎగాదిగా చూచి "కవిత అంటే మీరేనా?" అని అడిగింది.

"ఆఁ. నేనే. నన్ను మీ కెలా తెలుసు?' అంది కవిత ఆశ్చర్యపడుతూ.

ఆమె మందంగా నవ్వి, ఎత్తుగా ఉన్న కడుపుమీద చేతులు పెట్టుకుని "అవసరంవస్తే అందరినీ తెలుసుకోవలసి వస్తుంది, మాంగళ్యాన్ని కాపాడుకోవడమే

> నిత్యజీవితంలో ఆత్మకు పట్టిన
> దుమ్మును కడిగివేసేది సంగీతం.
>
> —ఆవర్‌బాక్

ప్రథమ కర్తవ్యంగా భావించే స్త్రీకి. వసుదేవుడు గాడిద కాళ్ళు పట్టుకున్న సంగతి మరిచిపోయారా? మీరు భరతనాట్యప్రదర్శన లిచ్చినప్పుడు. . . అనాథ శరణాలయ భవనం కోసం. . . మీ ఫోటోలు పత్రికల్లో పడలేదా? మీరు విదేశాలకు వెళ్ళినప్పుడు పడలేదా?. . . నేను మద్రాసు నుండి వస్తున్నాను. నా పేరు విజయ!" అంది కమ్మటి కంఠంతో.

"అంటే రేడియోలో. . .!" అనుమానంగా అంది కవిత.

"ఆఁ. రేడియోలో, సినిమాలో పాటలు పాడే విజయను నేనే" అంది విజయ.

"అరే, మీరా? లోపలికి రండి!" అని ఆదరపూర్వకంగా లోనికి తీసుకువచ్చి సోఫాలో కూచోబెట్టి, "ఉండండి. ఫలహారం పంపమని మా అమ్మకు చెప్పి వస్తాను!" అని లోనికి వెళ్ళింది కవిత.

నాకూ విజయతో మాట్లాడాలనిపించింది. ఆమె సోఫామీద పడిఉన్న గజ్జెలను చేతికి తీసుకుని చూస్తూంటే దగ్గిరికి వెళ్ళి "నమస్కారమండీ. నా పేరు పిచ్చయ్యశాస్త్రి. కవితకు బావనౌతాను!" అన్నాను.

ఆమె తిరిగి నమస్కరించింది. "మీ రెవరో నాకు తెలియకపోయినా, మీ రచనలు పేపర్లలో చూస్తూంటాను. ఇవాళ మిమ్మల్ని చూడ్డం నాకు ఆనందంగా ఉంది" అంది.

అప్పుడే వచ్చింది కవిత "మీరు రావడం నా కెంతో ఆనందాన్ని కలిగిస్తోంది, విజయగారూ!" అంటూ.

నేను తిరిగి వెళ్ళి యథాస్థానంలో కూచున్నాను.

"ఆటపాట లిలా ఒకచోట కలియడం ఆశ్చర్యంగా ఉంది గదండీ!" అంది విజయ.

"అవి రెండూ విడదీయరానివి!" అంది కవిత.

"విధి వక్రిస్తే మనంగూడా విడదీయరానివాళ్ళమౌతాం. చూడండి, నే నిప్పుడు వచ్చింది మనిద్దరి జీవితాలకు సంబంధించిన విషయం మాట్లాడను. ఏకాంతంగా ఉండే ప్రదేశం చూచుకుంటే మంచిది!" అంది విజయ.

అంత ఏకాంతంగా మాట్లాడవలసిన విషయం ఏమిటో?

కాసేపు విజయవైపు చూసి ఆలోచిస్తూ నిలబడ్డది కవిత.

నాకూ ఆమె కవితతో మాట్లాడదలుచుకున్న విషయాన్ని వినాలనే ఉత్సాహం పుట్టింది. అయినా ప్రయోజనం లేదనుకున్నాను.

విజయ కవిత భావాలను పసిగట్టిందేమో "మీరు భయపడవలసిందేమీ లేదు, ఎవరో ముక్కూ మొహం తెలియని మనిషి వచ్చి ఇలా అంటుందేం అని. . . మనం ఆడవాళ్ళం. జీవితంలో భయపడేదానికన్నా జాగ్రత్తపడటం అవసరం!" అంది.

ఆమె ఎంతో అనుభవజ్ఞురాలుగా తోచింది నాకు. లేకపోతే అంత విజ్ఞతతో ఎవరు మాట్లాడతారు?

ఏదొైనా ఆమె చెప్పేదేదో వినాలనిపించింది నాకు.

కవిత తన పమిటకొంగును బొడ్డులో దోపుకుంటూ, "మీ రన్నదీ నిజమే. నా కోసం చాలా దూరంనుండి వచ్చారు!" అంది.

"ఆఁ. ఏం దూరం లెండి. నాగరికత అనంతంతో

అంగలు వేస్తున్న కాల మిది. మద్రాసునుండి ఇక్కడి కున్న నాలుగునిమిది మైళ్ళూ పెద్ద దూరమా? పైగా ఈ నెల్లూరు మా తాతగారి ఊరు. ఇప్పుడు వాళ్ళెవ్వరూ ఇక్కడ లేరు లెండి. నేను స్టెనోగ్రాఫర్ అప్లికెంట్‌గా సెలక్టు కావడంతో అందర్నీ మద్రాసుకే మార్పించాను!" అంది విజయ.

"అయితే ఈ ఊరు మీకు కొత్త కాదన్నమాట!"

"ఊహూఁ. నేను పుట్టింది, పెరిగింది, చదువు కుంది ఇక్కడే. మీతో చెప్పవలసిన విషయాలు చెప్పి నేను వెంటనే వెళ్ళిపోవాలి!" అంది విజయ.

"మా తల్లిదండ్రులను. . .!"

"ఇప్పుడు కాదు, మరొక రోజు వచ్చి తప్పకుండా చూస్తాను!"

"మరి నా గదిలో కూచుందురు గాని, రండి. నేను ఫలహారం తీసుకువస్తాను!"

"నే నిప్పుడు ఫలహారం చెయ్యను. మీరు దయచేసి వెంటనే మీ గదిలోకి పదండి!" అంది విజయ ఓసారి తన చేతి గడియారం చూచుకుని.

కవిత విజయను తన గదిలోకి తీసుకువెళ్ళింది.

నాకు మనసు ఉండబట్టలేదు, విజయ ఏం చెబుతుందోనని. వెంటనే సందువైపు వెళ్ళి కిటికీ పక్కగా నిలబడ్డాను అంతా గమనిస్తూ.

క్షమించండి. అలా ఒకరి రహస్యాలను వినడం నాగరికతా లక్షణం కాకపోయినా, ఆ సమయంలో అది అవసరం అనిపించి అలా ప్రవర్తించక తప్పింది గాదు ఉక్రనీతిని తలపోసుకుని.

అంతేనాడు, కవిత నాకు గాకుండా పోతుందనే బాధ ఎటువంటిదో తెలిసినందుకే ఈ పిచ్చయ్యశాస్త్రిని మీ లేవిన అందు అలా ప్రవర్తించినందుకు.

కవిత విజయను తను వ్రాసుకునే టేబిల్ ముందున్న కుర్చీలో ఓ దాంట్లో కూర్చోబెట్టి తనూ కూర్చుంది. గోడలకు కవిత విదేశాలలో భరతనాట్య ప్రదర్శనలు ఇచ్చినప్పుడు తీసిన సన్మానాల ఫోటోలు ఉన్నాయి. విజయ వాటిని చూస్తూ ఒక్కసారి ఉన్న అరుణ కుమార్ ఫోటోను చూచి "ఈ ఫోటో ఎవరిది?" అని అడిగింది.

"అరుణకుమార్‌గారని. . . ఈ ఊరే వారిది!" అంది కవిత గోముగా ఆ ఫోటోవైపు చూస్తూ.

"మద్రాసులో కూడా ఉంటూండేవారనుకుంటాను."

"ఆఁ. అక్కడ ఎం. ఎ. చదివారు. ఇప్పుడు పిహెచ్ డీ. చెయ్యాలని ప్రయత్నిస్తున్నారు. మంచి వారికి మారుపేరు ఈ అరుణకుమార్ . . . అయినా వారి సంగతి మీ కెలా తెలుసు?" అంది కవిత.

విజయ లోలోగా నవ్వి "దాని దేముందండీ? గత పది సంవత్సరాలుగా నేను మద్రాసులో ఉంటున్నాగా. వారికేగాని అదృష్ట దురదృష్టాలు మనల్ని ఎలా వరిస్తుంటాయో చెప్పడం కష్టం. నే నెంతో అదృష్టవంతురాలిననుకున్నాను. తీరా అసలు సంగతి తెలిసినతరవాత నాకన్న దురదృష్టవంతురాలు ప్రపంచంలో ఉంటుందా అనిపించింది. సరిగ్గా మీ పెళ్ళిచూపుల సమయానికి రావడంగూడా ఒకందుకు మంచిదే అయింది!" అంది.

కవితా, నేనూ ఇద్దరం ఆశ్చర్యపడ్డాం 'పెళ్ళిచూపుల సంగతి ఆమె కెలా తెలుసునా?' అని.

"నా పెళ్ళిచూపులు జరుగుతున్నా యన్న విషయం. . .!" కవిత విస్మయంతో అడిగింది.

"నా కెలా తెలిసిందా అనా?. . . అంత తేలిగ్గా తెలియలేదు, చాలా కష్టంమీద తెలిసింది అరుణ కుమార్ ఇక్కడున్నాడన్న విషయం. మీ నాన్నగారూ మీరూ మాట్లాడుకుంటూన్న సమయంలో వచ్చి వాకిట్లోనే ఆగిపోయాను . . . అరుణకుమార్ జీవితంలో అడుగుపెట్టింది నే నొక్కతెనేకాదనీ, చాలామంది ఉన్నారనీ. . .!"

"ఏమండీ, మీరనే దేమిటి?" ఓవాలున లేచింది కవిత తోకతొక్కిన తాచులా.

మరి అరుణకుమార్‌ను ఒక్క మాటన్నా సహించ లేదు కవిత.

ఒకసారి నే నేదో అంటే "బావా, అరుణకుమార్‌ని అంటే నే నూరుకోను. అతను చాలా మంచివాడు. ఇంకెప్పుడూ అలా అనకు!" అని మెత్తగా మందలించింది.

విజయ కాసేపు మౌనంగా ఉండి, "ఏం లేదు. సూటిగా చెప్పదలుచుకుంటే. . .!" అని కవిత కళ్ళల్లోకి చూచి, "ఈ విషయం మిమ్మల్ని ఆశ్చర్యంలో ముంచడమే గాకుండ చాలా బాధ పెట్టవచ్చు!" అంది.

> **సంగీతం**
>
> భగ్న హృదయులకు దివ్యౌషధమే సంగీతం.
>
> — ఎ హంట్

అదంతా సినిమా సస్పెన్స్‌లా తోచింది, కిటికీపక్కన నిలబడి అంతా గమనిస్తున్న నాకు.

అసలు ఆమె అరుణకుమార్ విషయం ఎత్తవలసిన అవసరం ఏమిటి? అనుకున్నాను.

అందులో ఏదో గూడుపుఠాణీ ఉందనిపించింది.

ఊపిరి బిగబట్టి విజయ ఏం చెబుతుందోనని చెవులు రిక్కించి వినసాగాను.

"నే నేమీ బాధపడను. మీరు చెప్పదలచుకుందేదో చెప్పండి!" అంది కవిత, ఏం చెబుతుందో అనే ఆరాటంతోనూ, భయంతోనూ.

"అరుణకుమార్ నా భర్త. నే నిప్పుడు ఎనిమిదో నెల గర్భంతో ఉన్నాను!" అంది నెమ్మదిగా విజయ.

ఎక్కడో కవిత గుండెల్లో ఓ పిడుగు పడ్డది.

మరెక్కడో కవిత హృదయంలో అగ్నిపర్వతం బద్దలైంది.

నేను నిశ్చేష్టుణ్ణయిపోయాను ఆ మాటలు విని.

అరుణకుమార్‌కు పెళ్ళి అయిందా?

నమ్మవలసిన విషయం!

నా పిచ్చిగాకపోతే కట్టుకున్న భార్యే వచ్చి అరుణ కుమార్ నా భర్త అని ఢంకావాయిస్తుంటే నమ్మలేకపోవడం ఏమిటి? అందుకనే నన్ను పిచ్చయ్య శాస్త్రి అన్నారు.

నా ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. నా నల్లటి ముఖం ఆ ఆనందంతో తెల్లగా ప్రకాశించింది. వాటంతైన ముఖంతో కవితవైపు చూచాను.

ఏదో విద్యుదాఘాతానికి గురి అయిన దానిలా స్పృహ తప్పి దక్కి సోఫాలో కూలబడిపోయింది కవిత.

గాలిమేడలు కూలిపోయాయి.

ఆశలు ఎండిన పిలంలా బీటలు వారాయి.

మరి!

ఏం చెప్పేది! అరుణకుమార్ మంచితనానికి మారు పేరట!

"మెరిసేదంతా బంగారం గాదు, కవితా" అంటే విన్నదా?

భగవంతుడు చక్కటి బుద్ధి చెప్పాడు!

అనుకోకుండా నాలో ఎవటివాళ్ళు ఏడుస్తుంటే చూచి ఆనందించే హీనమైన మానసత్వం మెల్లగా తొలగించుకుంది.

సారీ!

కన్నీళ్ళు బుగ్గలమీదినుండి జారుతూంటే, తల ఎంచుకుని ఉప్పెనలా వస్తూన్న దుఃఖాన్ని ఆపుకోలేక ముఖాన్ని చేతుల్లో దాచుకుంది కవిత.

కవిత కన్నీరు నా హృదయాన్ని కరిగించివేసింది. వెంటనే వెళ్ళి కవితను హృదయంలోకి తీసుకుని ఓదార్చాలనిపించింది. మరి కవితతో చిన్నతనంనుండీ ఆడుకుంటూ పాడుకుంటూ తిరిగినవాణ్ణి గదా!

అయినా అది సమయంగాదని నాలో నేను బాధ పడుతూ ఊరుకున్నాను.

విజయ కవితపక్కన చేరి ఓదార్చసాగింది. "అరుణ కుమార్ ఇలా మంచితనాన్ని నటించి ఎంతమంది ఆడవాళ్ళను అన్యాయం చేశాడో చెప్పలేను, కవితా! అయినా అతన్ని పెళ్ళి చేసుకోగలిగింది నే నొక్కర్తెనే. అలా చూడు!"

తన సంచీలోంచి కొన్ని ఫోటోలను తీసింది విజయ.

అవన్నీ తన వలలో వేసుకున్న ఆడవాళ్ళతో తీయించుకున్న ఫోటోలు. చాలా ఉన్నాయి. ఒక్కొక్క ఫోటోను చూస్తుంటే తన గుండెలు ఒక్కొక్క కత్తిపోటుకు గురి అయినట్లు బాధపడ్డది కవిత.

"ఇది మా పెళ్ళినాటి ఫోటో!" అని ప్రత్యేకంగా ఓ ఫోటో తీసి చూపింది కవితకు విజయ.

దాన్ని చూచి మరీ పెద్దగా ఏడ్చింది కవిత.

విజయ కవితను హృదయంలోకి తీసుకుని తల నిమురుతూ "ఏడ్చి ప్రయోజనం లేదు, కవితా! పరిస్థితుల నెదుర్కొని ధైర్యంగా ముందుకు పోవాలి" అంది.

"ఏడవక ఏం చెయ్యమంటారు? నా గుండెలు బద్దలౌతున్నాయి!" అంది కవిత.

"మునిగిపోయిందేమీ లేనిదానికి అలా అనుకోవడం, బాధపడడం ఎందుకు, అరుణకుమార్‌కు నీ మానాభిమానాలు బలికాకముందే నేను వచ్చినందుకు సంతోషించక? తన అందంతో, మంచిమాటలతో ఆడదాన్ని ఆకర్షించి బలి తీసుకోవడం అతని కొక ఆట. అతని బారిన పడిన ఓ అమ్మాయి గర్భవతి అయితే ఆత్మహత్య చేసుకుంది. . . మరొకతె మానం పోగొట్టుకున్నాననే భయంతో ఇల్లు వదిలి పారిపోయి వ్యభిచారిణిగా బ్రతుకుతూ సినిమాల్లో ఎక్స్ట్రా వేషాలు వేస్తోంది. . . అరుణకుమార్ చరిత్రలో ఇటువంటి విషయాలు కోకొల్లలు . . . నా దురదృష్టంకొద్దీ నేనూ అతని వలలో

పద్దాయి, ఇంటిపక్కనే ఉండడంవల్ల. . . అయితే పెళ్ళి చేసుకున్న తరవాతగానీ నే నతనికి లొంగ లేను. . . అరుణకుమార్ నాకు అగుపించి ఆరు నెలలు పైబడుతూంది. . . ఎంతగానో గాలిస్తే ఈ ఊళ్ళో ఉన్నాడనీ, నిన్ను పెళ్ళి చేసుకోబోతున్నాడనీ విన్నాను. తీరా ఇక్కడికి వచ్చిన తరవాత ఆ విషయం నిజమని తెలిసింది. అతన్నిగురించి మీరు భావించినదంతా అబద్ధం. అతను ఎం. ఎ. కాదూ, గిమ్మేకాదూ. ఇంటర్మీడియేట్ ఫెయిలయినవాడు. . . అయినా తెలివిగలిగినవాడు!'' అంది విజయ.

అంతా విని అరుణకుమార్‌ను గురించి 'ఓరి పిడుగా!' అనుకున్నాను.

అటువంటి విషయాలు లోకంలో కొత్త కాక పోయినా అరుణకుమార్‌ను మంచివాడేనని నమ్మిన నా పిచ్చితనానికి సిగ్గుపడ్డాను.

''ఈ విషయాలన్నీ నీకు చెప్పి నిన్నుఅతని బారినుండి తప్పించాలనే వచ్చాను, కవితా!'' అంది మళ్ళ విజయ.

కవిత కాసేపు మౌనం వహించి కన్నీరు తుడుచు కుంటూ ''అరుణకుమార్ అంత మోసగాడా? తెల్ల గుడ్డలు వేసుకుని తియ్యగా మాట్లాడుతూంటే ఎంతో మంచివాడనుకున్నాను!'' అంది.

విజయ నవ్వి, ఫొటోలను తిరిగి సంచీలో ఉంచుతూ ''తెల్లగుడ్డలు వేసుకున్నంతమాత్రాన మనసు తెల్ల బడదు, కవితా. కొందరు మగవాళ్ళకు ఆడదాన్ని ఆటవస్తువుగా చూడడం మాత్రమే తెలుసు. అంతేగానీ ఆడదీ ఒక మనిషేననే భావం కామోద్రేకంలో కళ్ళు మూసుకుపోయిన వాళ్ళకు రాదు. ఆడదాన్ని సిగరెట్ తాగినట్లు పీల్చి, మిగిలిన ముక్కను పారవేసినట్లు పారవేస్తారేగానీ పురుషుని జీవితానికి జీవాలు పోసే అమృతభాండం ఆడదని అందరూ గ్రహించలేరు. అరుణకుమార్‌గూడా అటువంటివాడే. నీలాగే నేనూ అతని ఆకారాన్ని చూచే, తెల్లగుడ్డలను చూచే, తియ్యని మాటలను చూచే ప్రేమించాను. . . మోసపోయాను!'' అని లేచి చీర సర్దుకుని, ''మరి నేను వస్తాను, కవితా. నేను వచ్చినట్లు మాత్రం అరుణకుమార్‌కు చెప్పకు. ఏమైనా అతను నా భర్త. మీ సహాయం ఉంటే అతన్ని మంచిదోవలో పెట్టగలను. భర్త మంచివాడు కానప్పుడు బాధపడేదాని కన్నా గుండెధైర్యంతో బాగు పరచుకోవడం మంచిది. నీ సహాయంతో నా భర్తను తిరిగి నేను పొందగల ననుకుంటున్నాను, కవితా. . . మరల నీకు రాత్రి ఎనిమిది గంటలకు అగుపిస్తాను!'' అని చకచకా బయటికి నడిచింది.

నేను వెంటనే వాకిలిదగ్గరికి పరిగెత్తి ఆమె కెదురై నమస్కరించి, ''మీ మేలు జన్మలో మరిచి పోలేను. గత జన్మల స్ఫురణ నాకుంటే జన్మజన్మలకూ జ్ఞప్తి పెట్టుకుంటాను. కవిత నాకు దక్కింది. మేమిద్దరం కలిసి అరుణకుమార్‌కూ మీకూ తిరిగి పెళ్ళి జరిపిస్తాం. మీరు మరోవిధంగా భావించకపోతే నా సోదరిగా మా ఇంట్లో ఉండండి. . . క్షణంసేపు ఆగండి. కవితతో చెప్పి వస్తాను!'' అన్నాను.

''మీ ఆదరాభిమానాలకు కృతజ్ఞురాల్ని. వెళ్ళిరండి!'' అంది విజయ.

కవిత గదిలో అడుగు పెట్టాను.


# ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# సౌమ్య దీపావళి కథల పోటీ

ప్రతిసంవత్సరంవలెనే ఈ సౌమ్య దీపావళి సందర్భం లోనూ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తూంది.

కిలక దీపావళి కథల పోటీలో 4,000 రూపాయల బహుమతులు అందజేశాము. రచయితలకు, రచయిత్రు లకు ఇతోధికమైన ప్రోత్సాహం కలిగించాలనే సంక ల్పంతో ఈ సంవత్సరం దీపావళి కథల పోటీకి 4,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

రచయితలు, రచయిత్రులు ఈ అవకాశం వినియోగించుకొని పాఠకులకు ఉత్తమమైన కథలు అందజేయాలనే మా కృషి విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని కోరుతున్నాము.

మొదటి బహుమతి రు. 2250
రెండవ బహుమతి రు. 1750
మూడవ బహుమతి రు. 500

దీపావళి కథల పోటీ నిబంధనలు :

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయ రచనలేకాని, అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు 12×8 అంగుళాల సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒక పక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్య మైనవాటిని ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. పోటీకి పంపిన కథను ఏ సందర్భం లోను తిప్పిపంపించడం జరగదు.
8. ప్రచురణకు ఏ కలం పేరో ఉపయో గించినా తమ అసలు పేరును విడిగా వ్రాయాలి.
9. రచనలను 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2' కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

సౌమ్య దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది

1969 ఆగస్టు 4

# వారఫలాలు

— పి. వి. రావు

**23-7-69 నుండి**
**29-7-69 వరకు**

## మేషం (అశ్వి.. భర.. కృత్తి. 1పా.)

ఇంటి విషయం, ఆర్థిక విషయం మీ దృష్టిని ఆకర్షిస్తాయి. రాశినాథుడు శని నక్షత్రంలో ఉన్నందు వల్ల ఖర్చు లెక్కువ కాగలవు. ఉద్యోగ విషయంలో ఆందోళన కలుగుతుంది. పాత మిత్రులను నమ్మకండి. వారిలో కొందరు వేరై పోతారు. కావలసిన డబ్బుకోసం ప్రయత్నిస్తారు. 24 వ తేదీ ఆమధ్య ఆరోగ్యం జాగ్రత్త. డబ్బు రావచ్చు కానీ పాడుచేయకండి. ప్రయాణ సూచన కలదు. పెద్దవారి ఆదరానికై ప్రాకులాడవలసి ఉన్నది. అజీర్తివంటి జబ్బులు రావచ్చు. మునుపటి అధికారి క్రిందగాని, మునుపటి ఉద్యోగంలోగాని పనిచేసే అవకాశం ఉన్నది. వ్యాపారస్థులకు మంచికాలం. 23, 24, 25, 26, 27 తేదీలు మంచి రోజులు.

---

కన్నీరు తుడుచుకుంటూన్న కవిత నన్ను చూస్తూనే లేచివచ్చి "బావా!" అంటూ హృదయంమీద తలపెట్టి ఏడ్చింది.

"అరే, ఏడుస్తున్నావేం, కవితా?...ఏం జరిగింది?" అని అడిగాను ఏమీ తెలియనట్లు.

"అరుణకుమార్ మోసగాడు, బావా! అతనికి పెళ్లి అయింది!" అంది.

"ఊం. అదేమిటి? తెల్లగా ఉంటాడు, తెల్లగుడ్డలు వేసుకుంటాడు, తియ్యగా మాట్లాడుతాడు. . .!"

"బావా!"

ఎంత కోపంగా అందో కవిత చెప్పలేను.

నా నల్లటి ముఖం ఎదురుగా ఉన్న అద్దంలో తళతళలాడుతూంటే చూచి నవ్వుకుని కవితను హృదయం లోకి తీసుకుంటూ, "నేను నల్లటివాణ్ణి, కవితా!" అన్నాను.

నేను నల్లగా—కాకినలుపు; నన్ను చూస్తే నాకే అసహ్యం వేసేటంత నలుపుగా పుట్టానని సూటిగా మీకు చెప్పనందుకు క్షమించండి!

కవిత మరీ నా హృదయంలో ఇమిడిపోతూ, "తెల్లనివన్నీ పాలనుకున్న నా మూర్ఖత్వాన్ని మన్నించు, బావా!" అంది.

ఏమైతేనేం, కవిత నాదయింది. అందుకు అరుణ కుమార్‌కు "థ్రాంక్స్" చెప్పుకోక తప్పదనుకున్నాను, 'ఒరే, పిచ్చయ్య శాస్త్రీ, అదృష్టవంతుడివంటే నువ్వేరా!' అనుకుంటూ. ★

## వృషభం

(కృత్తి. 2, 3, 4 పా., రోహి., మృగ. 1, 2 పా.)

రాశినాథుడు శుక్రుడు స్వక్షేత్రంలో రవితో కలిసి ఉండడం, పైన గురువీక్షణం ఆర్థికంగా, ఉద్యోగరీత్యా మీ స్థితిని మెరుగుపరుస్తుంది. ముఖ్యమైన ప్రయాణం చేస్తారు. కుజుని సప్తమ స్థితి అవివాహితులకు వివాహాన్ని సూచిస్తుంది. ఖర్చులు పెరగ వచ్చు. శని ద్వాదశస్థితి, ధనస్థానం పై కుజదృష్టి డబ్బు విషయంలో ఆటంకాలను సూచిస్తుంది. జాగ్రత్తగా మెలగాలి. ఇతరులపై ఆధారపడరాదు. కుటుంబ సౌఖ్యం తక్కువ. నూతన విజ్ఞానం సంపాదిస్తారు. వారాంతంలో ఉద్యోగంలో స్థితి బాగుపడుతుంది. ఏవో కష్టనష్టాలున్నా వ్యాపారస్థులకు మంచికాలం. 23, 24, 25, 27, 29 తేదీలు మంచి రోజులు.

## మిథునం

(మృగ. 3, 4 పా., ఆర్ద్ర., పున. 1, 2, 3 పా.)

చింతా చికాకూ ఎక్కువ. శని కుజుల పని అది. అవసరాలకు చాలా డబ్బు కావలసి వస్తుంది. పిల్లల ఆరోగ్యం విషయమై శ్రద్ధ అవసరమవుతుంది. మీ ఆరోగ్యమూ చూచుకోవాలి. పథ్యపానాలు జాగ్రత్త. కారం పులుసూ మానాలి. కుటుంబంలో ప్రధానమైన మార్పులు వస్తాయి. కంటిజబ్బుంటే ముందే చూపించుకోనండి. ఉద్యోగంలో బాగుంటుంది — ఎంత పని హెచ్చినా, ఎంత ఇతరుల సహకారం తగ్గినా. వ్యాపారస్థులకు లాభకాలం. 23, 24, 25, 27, 29 తేదీలు మంచి రోజులు.

## కర్కాటకం (పున. 4 పా.. పుష్య.. ఆశ్లే.)

మిశ్రమ ఫలితాలు కలవు. ప్రధాన గ్రహాలు శుక్ర కుజులు బాగున్నారు. బంధుమిత్రుల ద్వారా డబ్బు వస్తుంది. పిల్లల స్థితి బాగుంటుంది. చాకచక్యంతో పనిచేస్తారు. మిత్రులపై ఆధారపడకండి. అందులో కొందరు డబ్బు దండుగ చేస్తారు. ఒకరు వ్యతిరేకిస్తారు. పదిలో శని కొంత ఆశాభంగాలకు కారణం. మీకు వ్యతిరేకంగా శత్రువులు పనిచేస్తున్నా మీ ఉద్యోగ స్థితి బాగుంటుంది. భాగస్థులతో కలిసి చేసే వ్యాపారాలలో లాభం వస్తుంది. 23, 24, 25, 26, 27, 29 తేదీలు మంచి రోజులు.

## సింహం (మఖ.. పూ. ఫ.. ఉ. ఫ. 1 పా.)

ముందుకంటె మంచివారం. ప్రారంభంలో ప్రయాణసూచన కలదు. ఆర్థికంగా ఒత్తిడి రావచ్చు. కాని వారం గడిచిన కొలది పరిస్థితి మెరుగవుతూ వస్తుంది. కుటుంబ జీవితంలో కొంత మార్పు వస్తుంది. సమీప బంధువులతో మనస్తాపాలు తెచ్చుకోవద్దు. వివాహాదుల ద్వారా ఆదాయం వస్తుంది. కొందరు సొంత ఇల్లు కట్టుకునే ప్రయత్నం చేయ వచ్చు. వాహనయోగం కూడా ఉన్నది. భార్య ఆరోగ్యం జాగ్రత్త. మీ ఆరోగ్యం చూచుకోనండి. మీ పని యజమానిని తృప్తిపరుస్తుంది. అధికారం హెచ్చుతుంది. వ్యాపారస్థులు చట్టా వ్యాపారం వంటివానిలో బాగా గడిస్తారు. 23, 24, 25, 26, 27, 29 తేదీలు మంచి రోజులు.

## కన్య

(ఉ.ఫ. 2, 3, 4 పా.. హస్త.. చిత్త 1, 2పా.)

బుధస్థితి మిత్రబంధు పరివారాన్ని, వారి సానుభూతి సహకారాలను లభింపజేస్తుంది. రవి ఏకాదశ స్థితి పైవారి ఆదరాభిమానాలకు తోడ్పడుతుంది. ఈ సమయాన్ని ఇతరులతోడి సంబంధ బాంధవ్యాలను అభివృద్ధి పరుచుకునేందుకు మీరు ఉపయోగించుకోవాలి. అష్టమ శని కొన్ని ఇబ్బందులను కొనితెచ్చినా మీరు నిగ్రహంతో ఎదుర్కోవాలి. ఇతరుల గొడవలలో తల దూర్చకండి. ఆర్థికంగా బాగుంటుంది. మిత్రులతో, సంఘాలతో జాగ్రత్తగా మసులుకోనండి. శత్రుబాధ ఉన్నా ఉద్యోగంలో బాగుంటుంది. వ్యాపారస్థులు విదేశీ స్వదేశ వ్యాపారాలు రెండిటా లాభాలు గడిస్తారు. 23, 24, 25, 26, 27 తేదీలు మంచిరోజులు.

## తుల

(చిత్త 3, 4 పా.. స్వాతి . విశా. 1, 2, 3 పా)

రాశినాథుడు శుక్రుని స్వస్థానస్థితీ, ద్వితీయంలోని కుజుని వీక్షించడం ఆర్థికంగా మంచిది. మీ ఆదాయ మార్గాలను, కుటుంబ వ్యవహారాలను చూచుకునేందుకు మంచి సమయం. శని సప్తమస్థితి కుటుంబ సభ్యుల ఆరోగ్యం విషయంలో కొంత ఆందోళనకు కారణం. నిర్మమంగా పనిచేయండి. కొత్తవారితో మైత్రి ఏర్పడి, వారి సాయంతో మీవాంఛాపూర్తికి దారి ఏర్పడవచ్చును. 27 వ తేదీన ధనాదాయానికి అవకాశమెక్కువ. సాంఘికంగా స్థితి బాగుంటుంది. ఉద్యోగంలో బాగుంటుంది. వ్యాపారస్థులకు మంచికాలం. 23, 24, 25, 26, 29 తేదీలు మంచి రోజులు.

## వృశ్చికం (విశా. 4 పా.. అనూ.. జ్యేష్ఠ)

సంతృప్తికరమైన గ్రహస్థితి. మీ రాశినాథుని వక్రత్యాగం, రవి కోణస్థితి పై వారి అనుగ్రహ సంపాదనకు అనుకూల్యం కల్పిస్తుంది. దూరప్రయాణ సూచన కలదు. వివాహాది ప్రయత్నాలుంటే నెరవేర గలవు. ఏకాదశ గురువు ఆదాయం తెచ్చిపెడతాడు. మిత్ర సహాయం ఉంటుంది. ఆరోగ్యం జాగ్రత్త. ప్రమాదాల పాలు కాకుండా మెలగండి. వ్యాపారస్థులకు లాభకాలం. 23, 24, 25, 26, 27, 29 తేదీలు మంచి రోజులు.

## ధనుస్సు (మూల. పూ. షా.. ఉ. షా. 1 పా.)

మిశ్రమ ఫలితాలను సూచించే గ్రహస్థితి. 24 వ తేదీ ప్రాంతంలో అధిక వ్యయంవల్ల, కలహాదులవల్ల ఆందోళన కలుగుతుంది. నమ్మలేని మిత్రులున్నారు. బుధ అష్టమస్థితి ఉద్యోగవృత్తుల కంత మంచిది కాదు. మనస్తాపాలు రాగలవు. ప్రయాణం చేస్తారు. మొదటి మూడురోజులు కాస్త ఇబ్బంది పడతారు. హఠాత్తుగా ధనమూ లభించవచ్చు. భార్య ఆరోగ్యం జాగ్రత్త. వ్యాపారస్థుల కంత మంచికాలం కాదు,